తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
26 సెప్టెంబర్ 2026
పేజీలు : 8



Follow :

## వూషు పోటీల్లో మెరిసిన కొందుర్గు
# పీఎం శ్రీ స్కూల్ విద్యార్థిని

- మైలర్దేవ్ పల్లి వూషు పోటీల్లో 'నహీద్ జహాన్'కు బంగారు పతకం!
- రాష్ట్ర స్థాయి వూషు పోటీలకు కొందుర్గు విద్యార్థిని నహీద్ జహాన్ ఎంపిక
- అండర్-17 విభాగంలో గోల్డ్ మెడల్ కైవసం
- పతకాలు బహూకరించిన ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి డాక్టర్ రామచంద్రుడు



జనంసాక్షి కొందుర్గు : హైదరాబాద్‌లోని మైలారదేవపల్లిలో శుక్రవారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) వూషు పోటీలలో రంగారెడ్డి జిల్లా, కొందుర్గు మండల కేంద్రానికి చెందిన (పీఎం శ్రీ) జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నహీద్ జహాన్ అద్భుత ప్రతిభ కనబరిచింది. రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాల పరిధిలో నిర్వహించిన అండర్-17 విభాగం పోటీలలో ఆమె బంగారు పతకం సాధించి మండల కీర్తిని చాటింది. ఈ విజయం ద్వారా వచ్చే నెల అక్టోబర్ 1, 2 తేదీలలో హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ (ఎల్ బి) స్టేడియంలో జరగబోయే రాష్ట్ర స్థాయి సెలెక్షన్స్ పోటీలకు నహీద్ జహాన్ అర్హత సాధించింది.

ఎస్‌జీఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి డాక్టర్ రామ చంద్రుడు ఆధ్వర్యంలో విజేతలకు మెడల్స్, సర్టిఫికేట్లు బహూకరించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు క్రీడల్లో రాణించడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొందుర్గు మండల సీనియర్ మాస్టర్ రమేష్ మాట్లాడుతూ.. నహీద్ జహాన్ రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. బంగారు పతకం సాధించిన విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.



# దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు

**మండల విద్యాశాఖ అధికారి చెన్నయ్య**



**ధారూర్,సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన ప్రత్యేక అవసరాలు కలిగిన (దివ్యాంగ)విద్యార్థులను ప్రోత్సహించడంతో పాటు,వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకు మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి చెన్నయ్య. తెలిపారు. ఈ క్రీడా పోటీలు సెప్టెంబర్ 28,2026న కేరెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించనున్నారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనలని విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడం,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం,సమాన అవకాశాలను కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులను అందజేయడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు,పీఈటీలు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించనున్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత ఉపాధ్యాయులు సహకరించాలని ఎంఈఓ చెన్నయ్య కోరారు.

# విద్యార్థులకు ఒక జత యూనిఫామ్‌లు పంపిణీ

**కొందుర్గు, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** పాఠశాల విద్యార్థుల సమస్యలపై 'జనం సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు, పాఠశాల యాజమాన్యం తక్షణమే స్పందించారు. విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీలో జరుగుతున్న ఆలస్యాన్ని ఎత్తిచూపుతూ ఇటీవల 'జనం సాక్షి' పత్రికలో వచ్చిన ప్రత్యేక వార్తకు స్పందనగా.. స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు (హెచ్ఎం) గోపీనాథ్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక చొరవ తీసుకు న్నారు. గురువారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమంలో విద్యార్థులందరికీ ఒక జత నూతన యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు గోపీనాథ్ మాట్లాడుతూ.. విద్యార్థుల అవసరాలను, సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చిన 'జనం సాక్షి' పత్రిక యాజమాన్యానికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వార్త ప్రచురితమైన వెంటనే స్పందించి, త్వరితగతిన యూనిఫామ్‌లను సిద్ధం చేసి పిల్లలకు అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా అభివృద్ధికి,



పాఠశాల ప్రగతికి తమ బృందం ఎల్లప్పుడూ ముందుంటుందని ఉపా ధ్యాయ బృందం తెలిపింది. సమస్య పై కథనాన్ని రాసి, అది పరిష్కారమ య్యేలా కృషి చేసిన 'జనం సాక్షి' పత్రికపై విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


నేటికీ అందని ఉచిత యూనిఫారాలు!
జనంసాక్షి



# శబరిమల సన్నిధిలో 'మహా పాదయాత్ర' బ్రోచర్ ఆవిష్కరణ

- ఇబ్రహీంపట్నం నుంచి శబరిమల వరకు 7వసారి మహా పాదయాత్ర
- అజయ్ గురుస్వామి ఆధ్వర్యంలో అక్టోబర్ 25న పాదయాత్ర ప్రారంభం
- పవిత్ర సన్నిధిలో మేల్తాంత్రి బ్రహ్మదత్త, ఈ.డి. ప్రసాద్ నంబూదిరి చేతుల మీదుగా ఆవిష్కరణ

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 25(జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం నుంచి శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి సన్నిధానం వరకు నిర్వహించనున్న 2026 మహా పాదయాత్రకు సంబంధించిన బ్రోచర్‌ను శబరిమల పవిత్ర సన్నిధిలో ఘనంగా ఆవిష్కరించారు. అజయ్ గురుస్వామి ఆధ్వర్యంలో వరుసగా 7వ సంవత్సరం నిర్వహించనున్న ఈ మహా పాదయాత్రను అక్టోబర్ 25న చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాలధారణ అనంతరం శబరిమల పవిత్ర సన్నిధానంలో నిర్వహించిన కార్యక్రమంలో మేల్తాంత్రి కుందుర్తి బ్రహ్మదత్త, ఈడి ప్రసాద్ నంబూదిరి చేతుల మీదుగా మహా పాదయాత్ర బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇదులకంటి గోపాల కృష్ణ గురుస్వామి, బాలరాజు స్వామి పాల్గొన్నారు.



చక్రిపురంలోనీ రెబల్స్ యూత్ ఆధ్వర్యంలో కొలువైన గణనాధుని శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షులు నెమూరి మహేష్ గౌడ్, చక్రిపురం కాలనీ అధ్యక్షులు మొగిలి రాఘవరెడ్డి, రంజిత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, యాదిరెడ్డి, శ్రీశైలం, పిన్ రెడ్డి ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, కరణ్, శశాంక్, వెంకటేష్ గుప్తా,రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– కాప్రా, జనంసాక్షి

## హబ్సిగూడ గణనాథుడి సేవలో అసెంబ్లీ స్పీకర్

### 5 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ



ఉప్పల్ / హబ్సిగూడ, సెప్టెంబర్ 25 (జనం సాక్షి): హబ్సిగూడ ప్రధాన రహదారిపై జువెలరీ షాపు నిర్వాహకులు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు సుమారు 5 వేల మంది భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మధుయాష్కి గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన గౌడ సంఘం ప్రతినిధులు



హయత్ నగర్, సెప్టెంబర్ 25 (జనం సాక్షి)ఆలిండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్‌పర్సన్‌గా ఎంపికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మధుయాష్కి గౌడ్ ను బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో గౌడ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆయనకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు లభించాలని, ప్రజాసేవలో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ నూతన గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడి రామకృష్ణ గౌడ్, ఎస్ఎన్ జిఎస్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాతి రాజేందర్ గౌడ్, న్యాయ సలహాదారు ముద్దగోని రామ్మోహన్ గౌడ్, గోపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సాయన్న, జనరల్ సెక్రటరీ యలమకంటి మీరయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సుపతం హోటల్స్ బ్యాంకెట్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



కుతుబుల్లాపూర్ సెప్టెంబర్ 25 జనం సాక్షి:కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ గండిమైసమ్మ డీ.పోచంపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన సుపతం హోటల్స్ బ్యాంకెట్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సుపతం హోటల్స్బ్యాంకెట్ హాల్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ప్రారంభించిన ఈ సంస్థ మంచి ఆదరణ పొందుతూ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు నాణ్యమైన ఆతిథ్య సేవలు అందిస్తూ మంచి పేరు సంపాదించాలని, వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని నిర్వాహకులకు సూచించారు. స్థానికంగా కొత్త వ్యాపారాలు ప్రారంభం కావడం ద్వారా ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారుఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# కేరెల్లిలో మల్లన్న పాదయాత్రకు ఘన స్వాగతం

### అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన తీన్మార్ మల్లన్న



ధారూర్ సెప్టెంబర్ 24 (జనంసాక్షి)బీసీ రాజ్యాధికార సాధనే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న బీసీ రాజ్యాధికార యాత్ర గురువారం 8వ రోజుకు చేరుకుంది.వికారాబాద్ నుంచి పాదయాత్రగా బయలుదేరిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామానికి చేరుకోగా పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.కేరెల్లి గ్రామానికి చేరుకున్న తీన్మార్ మల్లన్నకు పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు, యువత,గ్రామ ప్రజలు ఆత్మీయంగా స్వాగతం పలికారు.పాదయాత్రలో పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొని యాత్రకు మద్దతుగా ముందుకు సాగారు.గ్రామంలో పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో పలువురు ప్రజలు మల్లన్నను కలిసి తమ సమస్యలను వివరించారు.ఈ సందర్భంగా కేరెల్లి గ్రామంలోని మహాత్మా జ్యోతిబా పూలే,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు తీన్మార్ మల్లన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలతో కలిసి బీసీ రాజ్యాధికార యాత్రను కొనసాగించారు.కేరెల్లి నుంచి బావారం వైపు పాదయాత్ర ఉత్సాహంగా సాగింది.మార్గమధ్యంలో పలుచోట్ల గ్రామ ప్రజలు మల్లన్నకు స్వాగతం పలుకుతూ యాత్రలో పాల్గొన్నారు.అనంతరం సాయంత్రం పాదయాత్ర ధారూర్ మండల కేంద్రానికి చేరుకుంది.యాత్రకు ప్రజల నుంచి అడుగడుగునా లభించిన స్వాగతంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.బీసీలకు రాజ్యాధికారంలో తగిన ప్రాధాన్యత,సామాజిక న్యాయం కల్పించాలనే నినాదంతో కొనసాగుతున్న ఈ యాత్రలో పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ యాత్ర ముందుకు సాగుతోంది.కేరెల్లిలో జరిగిన కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామ పెద్దలు,యువత, మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దీన్ దయాళ్ ఉపాధ్యాయ్‌కు ఘన నివాళులు

### అంత్యోదయ భావన నేటి తరానికి స్ఫూర్తిదాయకం కళ్లెం నవజీవన్ రెడ్డి



హయత్ నగర్, సెప్టెంబర్ 25 (జనం సాక్షి)పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా హయత్‌నగర్, హైకోర్టు కాలనీ డివిజన్లలో నిర్వహించిన జయంతి కార్యక్రమాల్లో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని ఘన నివాళులు అర్పించారు. హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్ ఆధ్వర్యం లో కార్పొరేటర్ కార్యాలయం వద్ద, హైకోర్టు కాలనీ డివిజన్ అధ్యక్షుడు మర్రి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో శారదానగర్ కాలనీలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలోని చివరి వరుసలో ఉన్న వ్యక్తి అభ్యున్నతే లక్ష్యంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ప్రతిపాదించిన 'అంత్యోదయ' భావనను ఈ సందర్భంగా నాయకులు స్మరించుకున్నారు. దేశ సమగ్ర అభివృద్ధి, స్వావలంబన, సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, కార్యదర్శి సురేష్, కార్యవర్గ సభ్యులు నర్సింహ, సీనియర్ నాయకులు గోవిందచారి, జనార్ధన్, బాలు, లక్ష్మణ్, విషచారి, మహిళా నాయకులు సైదమ్మ, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, అభిలాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలి

### 110 కోట్లతో కాగ్నా నది నుంచి పట్టణ ప్రజలకు తాగునీరు :ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



తాండూరు సెప్టెంబర్ 25(జనంసాక్షి)రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిపేర్కొన్నారు.శుక్రవారం తాండూరు పట్టణంలోని సల్లా గార్డెన్స్‌లో ఎల్మకన్య ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా జనార్ధన్ రెడ్డి , వైస్ చైర్మన్‌గా రాముతో పాటు నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చైర్మన్, వైస్ చైర్మన్ మరియు నూతన పాలకవర్గ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలుతెలిపారు.రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ, రైతులకు మరింత మేలు జరిగేలా మీ పాలకవర్గం సమర్థవంతంగా పనిచేయాలని, రైతులకు మంచి సేవలు అందిస్తూ సొసైటీకి మంచి పేరు, మీకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.గతంలో సొసైటీ లు అంటే తలుపులు, ఇంట్లో



సామాగ్రి అప్పు కిందికి తీసుకుపోతుండే వారు.ఇప్పుడు సొసైటీలపై రైతులకు మంచి అభిప్రాయం ఉంది. కాగితాల్లో ఉన్న రికార్డు లను డిజిటలైజ్ చేశాం.రైతుల అవసరాలకు తగ్గట్టుగా లోన్స్ ఇస్తున్నాం. కోట్లబ్లి, జుంటుపల్లి, శ్రీరాముల వారి ప్రాజెక్టులను బాగు చేసుకుని, రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం.110 కోట్లతో కాగ్నా నది నుంచి తాండూరు పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు అవసరమైన సన్నాహాలు చేస్తున్నాం. భవిష్యత్‌లో తాండూరు ప్రజలకు శాశ్వత తాగునీటి పరిష్కారం కల్పిస్తామన్నారు.సంవత్సరంలోపు అన్ని మండలాల్లో అభివృద్ధి పనులను పూర్తి చేస్తాని తెలిపారు.గత పాలకులు తాండూరు అభివృద్ధి చేయకుండా, హైదరాబాద్ కు, పబ్బులకు, ఫాంహౌస్ లకు పరిమితం అయ్యారని అన్నారు.తాండూరు మండల అభివృద్ధి బాధ్యత మండల ప్రజాప్రతినిధులు, నాయకులు తీసుకోవాలి. రైతుల సంక్షేమం, ప్రజల అభివృద్ధి, తాండూరు నియోజకవర్గ ప్రగతే మనందరి లక్ష్యం. అందరం కలిసి పనిచేసి తాండూరును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దామని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల నెరవేరింది.. సొంతింట్లోకి అడుగు

### లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**తాండూరు సెప్టెంబర్ 25(జనంసాక్షి)** మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. 9వ వార్డులో నూతనంగా నిర్మించిన సగ్గెం ఇందిర – నారాయణ దంపతుల ఇందిరమ్మ ఇల్లు మరియు 27వ వార్డులో నూతనంగా నిర్మించిన రజియా బేగం – దస్తగిర్ దంపతుల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి (బీఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎంఆర్ గారు మాట్లాడుతూ... "పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోంది. ప్రతి అర్హుడైన పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం" అని తెలిపారు. నూతన గృహంలోకి ప్రవేశించిన కుటుంబాలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాకు సొంత ఇల్లు లేక ఎంతో ఇబ్బంది పడ్డాము. కాంగ్రెస్ ప్రభుత్వం మా సొంతింటి కలను నెరవేర్చింది. మాకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే బీఎంఆర్ కి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు.

# దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఘన నివాళులు

### అంత్యోదయ సిద్ధాంతం నేటి తరానికి స్ఫూర్తిదాయకం: అనంత్ రెడ్డి



**చేవెళ్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)** పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకొని చేవెళ్లలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. చేవెళ్ల మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు అత్తెల్లి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అత్తెల్లి అనంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశం కోసం పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతే లక్ష్యంగా ఆయన ప్రతిపాదించిన 'అంత్యోదయ' సిద్ధాంతం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా పనిచేయడమే దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలకు నిజమైన నివాళి అని అన్నారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలను ప్రతి బీజేపీ కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఇంద్రసేన రెడ్డి, చేవెళ్ల మున్సిపల్ ప్రధాన కార్యదర్శి చేగురి ప్రవీణ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, పాగా వెంకటేష్, అభిషేక్ రెడ్డి, తెలుగు శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, రవీందర్, చాకలి శ్రీనివాస్, గణేష్, చంద్రశేఖర్ రెడ్డి, దామోదర్, జైసింహా రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, శ్రీశైలం, అభి తదితరులు, బీజేపీ కార్యకర్తలు పాల్గొని పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళులు అర్పించారు.

# చిట్టిగిద్ద గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

### చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**నవాబుపేట సెప్టెంబర్ 25( జనం సాక్షి):**నవాబుపేట్ మండలపరిధి లోని చిట్టిగిద్ద గ్రామంలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమానికి గ్రామ సర్పంచి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆయనమాట్లాడుతూ గ్రామంలోనిఅర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. చిట్టిగిద్దా గ్రామానిలో ఇందిరమ్మ ఇండ్లు 24 మంజూరైన సందర్భంగా 10 ఇల్లు నిర్మాణంలో కొనసాగుతున్నాయి 8పూర్తి అయినవి మిగిలినవి పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి కి ఆదేశాలు జారీ చేశారు . గ్రామ ప్రజలందరికీ శక్తుల కృషి చేసే విధంగా చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అర్హతల గేట్ నుండి చిట్టి గడ్డ రైల్వే స్టేషన్ వరకు బీటీ రోడ్డు, కొత్తగాడి నుండి నారాయణపూర్ చిట్టిగిద్దా పులు మామిడి, ఎల్లకొండ వరకు బీటీ రోడ్డు శంకర్పల్లి వరకువేసి బస్సు వెళ్లే విధంగా చేస్తానని తెలిపారు. నీ పూర్తిగా అండర్ డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మించడానికి మంజూరు చేస్తానని అన్నారు. ఈకార్యక్రమం గ్రామ సర్పంచి పోతురాజు శ్రీధర్ రావు,లో మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, మాజీ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ అనసూజ రంగయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జిపిఓ కళావతి, మహ్మద్ అలీ, డీలర్ దయాదేవి, బందయ్య గౌడ్, శ్రీహరి, నదీప్, అర్జున్ మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీ ఇక్బాల్, శాంతి కుమార్, దయానంద్,ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# తాండూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ

### నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు :ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 25(జనంసాక్షి)** సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రస్తుతం సొంత భవనం లేక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు హైదరాబాద్ రోడ్డు మార్గంలో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు ఇప్పటికే ప్రభుత్వానికి పంపించాం. త్వరలోనే నూతన భవనానికి మంజూరు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం కార్యాలయంలో అందుతున్న రిజిస్ట్రేషన్ సేవలు, ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎదురవుతున్న ఇబ్బందులు, సేవల అందుబాటు, సిబ్బంది పనితీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, పారదర్శకంగా, వేగంగా అందేలా అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఇకపై నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శిస్తానని, ఆకస్మిక సందర్శనల్లో భాగంగా అధికారులు, సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు కార్యాలయాలకు వచ్చే ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటానని ఎమ్మెల్యే బీఎంఆర్ తెలిపారు.

## అయ్యప్ప స్వామి దేవాలయానికి విరాళం అందజేత

### దేవాలయ నిర్మాణానికి 6లక్షల 5వేలు అందజేసిన మన్నే సదాశివ రెడ్డి



**మొయినాబాద్: జనం సాక్షి సెప్టెంబర్ 25:**మొయినాబాద్ మండల పరిధిలోని అమ్డపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప దేవాలయానికి అదే గ్రామానికి చెందిన మన్నే సదాశివ రెడ్డి శుక్రవారం దేవాలయ కమిటీ సభ్యులకు రూ. 5లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. గతంలో కూడా ఆలయ నిర్మాణానికి లక్ష 50 వేలు అందజేయగా ఆలయ నిర్మాణానికి మొత్తం రూ. 6లక్షల 50వేలు అందజేస్తారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అయ్యప్ప మన్నే సదాశివ రెడ్డి వారికి అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణ ఉప సర్పంచ్ జితేందర్ రెడ్డి వాట్స్ సబ్బుడు సామ రామ్మోహన్ రెడ్డి మాజీ సర్పంచులు గుండం నరసింహారెడ్డి రవళి గోపికృష్ణ రెడ్డి మాడి బల్వంత్ రెడ్డి వేముల శ్రీనివాస్ గౌడ్ వెంకట్ రెడ్డి అంజిరెడ్డి సైపాల్ రెడ్డి రవీందర్ రెడ్డి కళ్యాణ రవీందర్ రెడ్డి వెంకటేష్ ఆలయ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామస్తులు,పాల్గొన్నారు.

## 22ఏ నిబంధనల సవరణ హర్షనీయం

### కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**మల్కాజిగిరి సెప్టెంబర్ 25 (జనం సాక్షి)** రిజిస్ట్రేషన్ చట్టం పరిధిలోని 22ఏ నిషేధిత భూముల జాబితా నిబంధనలను సవరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై మల్కాజిగిరి కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ శుక్రవారం మల్కాజిగిరి చౌరస్తాలో స్వీట్లు పంచుకొని బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌ఛార్జి లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ. సాంకేతిక కారణాలు, రెవెన్యూ రికార్డుల్లోని లోపాల వల్ల ఏళ్ల తరబడి 22ఏ జాబితాలో చిక్కుకుపోయిన ప్లాట్లు, ఇళ్లు, ఫ్లాట్ల యజమానులకు ప్రభుత్వ ఉత్తర్వులు పెద్ద ఊరటనిచ్చాయన్నారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ తదితర అనుమతులు కలిగిన ఆస్తులకు నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించడం వల్ల మల్కాజిగిరి పరిధిలోని వేలాది మంది బాధితులకు మేలు జరుగుతుందని పేర్కొంటూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, నాయకులు బీకే శ్రీనివాస్, గుండా నిరంజన్, జీఎస్వీ సతీష్ కుమార్, పిట్టల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్, వినోద్ యాదవ్, రాందాస్, సంతోష్ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, అశోక్ రెడ్డి, కపిల్, శ్రీరామ్ యాదవ్, మంద భాస్కర్, వెంకన్న, కీర్తి గణేష్, శంకర్ రావు, ప్రభ, పుష్పలత, కనకలక్ష్మి, బాల్‌రాజ్ యాదవ్, యాదగిరి, కన్నా, చందు తదితరులు పాల్గొన్నారు.

## నక్కగుట్ట తండాలో ఘనంగా గణపతి లడ్డూ వేలం

### పెద్ద లడ్డూ రూ.68,001 లకు కైవసం



**యాచారం, ఆగస్టు 27 (జనం సాక్షి):** మండల పరిధిలోని నక్కగుట్ట తండాలో వినాయక మండపం వద్ద నిర్వహించిన మహాగణపతి లడ్డూ వేలం పాట ఘనంగా జరిగింది. ఈ వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. అత్యధిక ధరకు లడ్డూను దక్కించుకునేందుకు పోటీపడ్డారు . పెద్ద లడ్డూను కేతావత్ నరేష్ రూ. 68,001 లకు కైవసం చేసుకోగా, చిన్న లడ్డూను రామావత్ నవీన్ రూ. 51,500 లకు కైవసం చేసుకున్నారు. లడ్డూ గ్రహీత లకు యూత్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. లడ్డూ కైవసం చేసుకున్న వారి కుటుంబాలకు మహాగణపతి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చిన్నారుల చెంతకు బీజేపీ

## అంగన్వాడీల్లో సేవా పక్షం సందడి

## జిల్లా అధ్యక్షులు యు.రమేష్ కుమార్

**తాండూరు, సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** సేవాహి సంకల్పం అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను బీజేపీ నేతలు సందర్శించారు. శుక్రవారం పట్టణంలోని గాంధీనగర్ వడ్డెర గల్లి లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న సౌకర్యాల పట్ల ఆరా తీశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు యు. రమేష్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సేవా పక్షం పేరుతో దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందుతున్న సౌకర్యాలు, పౌష్టికాహారం గురించి తెలుసుకునేందుకు ఈ సందర్శన చేపట్టామని తెలిపారు కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కార్యదర్శి, కౌన్సిలర్లు నగరం మల్లేశం, శ్రీకాంత్ రెడ్డి, సందీప్, అభిలాష్ పండిత్, అంగన్వాడీ టీచర్లు రాధా, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సాఫీగా గణేష్ నిమజ్జనం

## నిమజ్జన కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన ఎంఎంసీ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**

గణేష్ నిమజ్జనాన్ని ఎలాంటి అవాంతరాలు లేకుండా సురక్షితంగా నిర్వహించేందుకు ఎంఎంసీ పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. నిమజ్జన కేంద్రాల్లో భద్రత, మౌలిక వసతులు, పారిశుద్ధ్య ఏర్పాట్లను కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎంఎంసీ పరిధిలోని పలు నిమజ్జన కేంద్రాలను సందర్శించిన కమిషనర్.. తాగునీరు, విద్యుత్ వెలుగులు, మొబైల్ మరుగుదొడ్లు, వైద్య సదుపాయాలు, క్రేన్లు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. అవసరమైన చోట అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. విగ్రహాలతో వచ్చే వాహనాలు, భక్తుల రాకపోకలకు అంతరాయం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.



**వ్యర్థాలు వెంటనే తొలగించాలి**

నిమజ్జనం అనంతరం వెలువడే పూలు, హరిత వ్యర్థాలు, ఇతర చెత్తను వెంటనే సేకరించి వేరు చేయాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన కేంద్రాలు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, చెరువులు, వాటి పరిసరాల పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

**అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తం**

నిమజ్జన విధుల్లో ఉన్న సిబ్బంది షిఫ్టుల వారీగా అప్రమత్తంగా ఉండాలని వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. భక్తులు, ప్రజలు, సిబ్బంది భద్రతకు ప్రాధాన్యమిస్తూ నిమజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా, పర్యావరణహితంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నిమజ్జన కేంద్రాల వద్ద అధికారులు, సిబ్బందికి భక్తులు సహకరించాలని, నిర్దేశించిన మార్గాలు, సూచనలు పాటించాలని ఎంఎంసీ అధికారులు విజ్ఞప్తి చేశారు.



# బైక్ పైనుంచి పడి వ్యక్తికి తీవ్ర గాయాలు

## ఉమ్మెంత్యాల - కొందుర్గు రోడ్డుపై తప్పని ప్రమాదాలు



**జనంసాక్షి, కొందుర్గు :** ఉమ్మెంత్యాల నుండి కొందుర్గు వెళ్లే ప్రధాన రహదారి ప్రయాణికుల పాలిట మృత్యుపాశంగా మారుతోంది. నిత్యం గుంతలమయంగా దర్శనమిచ్చే ఈ రోడ్డుపై ప్రయాణించాలంటేనే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాజాగా జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. చీకట్లో కనపడని గుంతలు..స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన నర్సిములు అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై కొందుర్గు వైపు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రస్తుతం ఈ రహదారిపై రీ,బీ,టీ పేరుతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టారు. దీంతో రాత్రి వేళ చీకట్లో రోడ్డుపై ఉన్న గుంతలు, అడ్డంకులను గమనించలేక నర్సిములు ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయనకు శరీరమంతా తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు ఆయనను వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# బొజ్జ గణపయ్య వెళ్లి రావయ్యా.. బై బై గణేశా



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** మండల పరిధిలోని పలు గ్రామాలలో వాడవాడను వెలసిన గణనాథుని సన్నిధిలో భక్తుల కోలాహలం ఆధ్యాత్మికత నడుమ విగ్నేశ్వరుడు ప్రత్యేక పూజలు అందుకున్నాడు. గత 12 రోజులుగా నిష్ట నియమాలతో పూజలు అందుకున్న లంభోదరుడిని ఉత్సవ కమిటీ సభ్యులు భజనలు, కోలాటం ఆటలు,మహిళల బొడ్డెమ్మల ఆటలతో ఊరేగింపు నిర్వహించి గ్రామ శివారులోని చెరువులలో నిమజ్జనం చేశారు. మండల పరిధిలోని బురాన్పూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం, ఏర్పుమళ్ళ కోట మైసమ్మ ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన గణనాథుడి సన్నిధిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి

## బీజేవైఎం రాష్ట్ర పదాధికారి విక్రమ్ సింగ్ ఠాకూర్

## క్రాంతి యూత్ ఆధ్వర్యంలో 42వ గణపతి మహోత్సవాలు.. రూ.61 వేలకు లడ్డూ వేలం

**కీసర, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవలోనూ చురుగ్గా పాల్గొనాలని బీజేవైఎం రాష్ట్ర పదాధికారి, పాలసీ రీసెర్చ్ కన్వీనర్ విక్రమ్ సింగ్ ఠాకూర్ అన్నారు. కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ పరిధిలోని ఠాకూర్ కాలనీ, బండ్లగూడలో క్రాంతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 42వ గణపతి మహోత్సవాల 11వ రోజు నిమజ్జన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1984 నుంచి క్రాంతి యూత్ సభ్యులు గణపతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయమన్నారు. యువత ఐక్యతతో ముందుకు సాగి సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ విభాగ్ సెక్రెటరీ దాసంజి, అన్నప్రసాద వితరణ దాత నిఖిల్ దీపక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు. లడ్డూ వేలం పాటలో ఠాకూర్ బాలాజీ సింగ్ రూ.61 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. భజనలు, మంగళహారతులు, నృత్యాలతో భక్తులు సందడి చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో నిమజ్జనోత్సవం ఘనంగా ముగిసింది.





# గణేష్ నిమజ్జనం

**మొయినాబాద్ (జనంసాక్షి) :** మొయినాబాద్ మండలంలో పరిధిలో అమరిగూడెం రోడ్డుకు మాస్టర్ మాస్ స్కూల్ చిన్నారులు పిల్లలతో గణేష్ నిమజ్జనం జరుపుకున్నారు విద్యార్థులు చిన్నాలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని గణేష్ నిమజ్జనం జరుపుకున్నారు పూజలు చేసి చిన్నారులు గణేశుని పాటలతో మారుమోగింది భక్తిశ్రద్ధలతో చిన్నారులు 11 రోజులు పూజలతో చేసి గణపయ్యను నిమజ్జనం జరుపుకున్నారు





## స్కూల్ గేమ్స్ ఉషూ పోటీల్లో కొందుర్గు విద్యార్థిని నహీద్ జహాన్‌కు స్వర్ణ పతకం

**కొందుర్గు – జనంసాక్షి :** రంగారెడ్డి జిల్లా మైలారదేవ్‌పల్లిలో శుక్రవారం నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) ఉషూ జోనల్ స్థాయి పోటీల్లో కొందుర్గు ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పిఎం శ్రీ, జెడ్ పి హెచ్ ఎస్) విద్యార్థిని నహీద్ జహాన్ అద్భుత ప్రతిభ కనబరిచి స్వర్ణ పతకం సాధించింది. రంగారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ జిల్లాలకు చెందిన అండర్–17 విభాగం పోటీలలో ఆమె ఈ ఘనత సాధించినట్లు కొందుర్గు మండల సీనియర్ మాస్టర్ రమేష్ తెలిపారు. ఈ పోటీలలో విజేతగా నిలిచిన నహీద్ జహాన్ అక్టోబర్ 1, 2 తేదీలలో హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో జరగబోయే రాష్ట్ర స్థాయి ఎంపికల (స్టేట్ సెలెక్షన్స్) పోటీలకు అర్హత సాధించింది. ఈ సందర్భంగా మైలారదేవ్‌పల్లిలో జరిగిన ముగింపు కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ రంగారెడ్డి జిల్లా సెక్రటరీ డాక్టర్ రామచంద్రుడు చేతుల మీదుగా విజేతకు గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాన్ని అందజేశారు. జోనల్ స్థాయిలో బంగారు పతకం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన నహీద్ జహాన్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, తోటి విద్యార్థులు మరియు మండల క్రీడాభిమానులు ప్రత్యేకంగా అభినందించారు.

## తాండూరులో ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



**తాండూరు, సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** తాండూరు పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు యు. రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ జయంతి వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. పండిత్ దీన్ దయాల్ చూపిన అంత్యోదయ మార్గం, దేశభక్తి నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బంటారం భద్రేశ్వర్, కృష్ణ ముదిరాజ్, పటేల్ విజయ్, మల్లేశం, సందీప్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, రమేష్ సాగర్, మల్లు, శ్రీకాంత్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్‌పూర్ గణేశ్ లడ్డూ రూ.2.40 లక్షలకు వేలం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్(జనంసాక్షి) :** గణేష్ నవరాత్రులలో భక్తిశ్రద్ధలతో పూజలందుకొని గణనాథుడు కిస్మత్‌పూర్‌లో నిర్వహించిన గణేశ్ లడ్డూ వేలంలో ఎలుగాని రాజు గౌడ్, ఆయన కుమారులు ప్రదీప్ గౌడ్, ఉదయ్ గౌడ్ కలిసి రూ. 2. 40 లక్షలకు లడ్డూను దక్కించుకున్నారు.

## వెంకటరమణ కాలనీలో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

### భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాద వితరణ
### భక్తులకు స్వయంగా అన్న ప్రసాదం వడ్డించిన మాజీ కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్



**బోడుప్పల్–జనంసాక్షి :** వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి 9వ డివిజన్ వెంకటరమణ కాలనీలో శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షుడు చిలుముల జగదీశ్వర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె. వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మాజీ కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాన్ని వడ్డించారు. కార్యక్రమానికి మేడిపల్లి సీఐ జలంధర్‌రెడ్డి, ఎస్ఐ తిరుపతి, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ యాసారం మహేష్, బండారి రవీందర్, బండి సతీష్ గౌడ్, వెంకటేష్ గౌడ్ తదితరులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులు,



కాలనీవాసులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావనతో పాటు ప్రజల్లో ఐక్యత, సేవాభావం మరింత పెంపొందుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళలు, కాలనీ ప్రముఖులు, బీఎస్‌కేజీ యువసేన సభ్యులు, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వెంకటేశ్వర కాలనీలో రూ.3.25 లక్షలకు లడ్డూ వేలం

**రాజేంద్రనగర్,సెప్టెంబర్25(జనంసాక్షి) :** శ్రీ వేంకటేశ్వర కాలనీ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం లడ్డూ వేలం ఉత్సాహంగా జరిగింది. శ్రీ మహారాజా చాట్ బండార్‌కు చెందిన విరూపాక్షం, నర్మద దంపతులు రూ. 3. 25 లక్షలకు గణపతి లడ్డూను దక్కించుకున్నారు. అనంతరం ఉత్సవ్ కమిటీ చైర్మన్ బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు దంపతులను మేళతాళాలతో సత్కరించి లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా ఉపేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉత్సవాల్లో కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు ఐక్యత, భక్తి భావాలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు, విశ్వనాథ్, జగదీష్, రాజా, నితీష్, ఉదయ్, శివ, ప్రవీణ్, చిన్న, చంద్రమౌళి, సమర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీలో ఘనంగా అనంత పద్మనాభస్వామి వ్రతం



**శంషాబాద్,సెప్టెంబర్25(జనంసాక్షి) :** ముచింతల్‌లోని స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణంలోని 74వ దివ్యదేశంలో శ్రీ అనంత పద్మనాభస్వామి వ్రతం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పరమపూజ్య శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక అలంకరణలు, పూజాధికాలు నిర్వహించారు. భక్తులు కుటుంబసమేతంగా పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సత్సంతానం లేని దంపతులకు పౌర్ణమి సందర్భంగా గరుడ ప్రసాదం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కేంద్ర పథకాలపై అవగాహన.. సబ్సిడీతో రుణాలు, ఉచిత శిక్షణ

**కీసర, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వ పథకాలపై మహిళలకు అవగాహన కల్పించేందుకు చీర్యాల గ్రామంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఎస్‌ఎంఈ అధికారి వరలక్ష్మి పాల్గొని ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం (పీఎంఈజీపీ), ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం





(పీఎంఎఫ్‌ఎంఈ) గురించి వివరించారు. ఈ పథకాల ద్వారా సబ్సిడీతో రుణాలు పొందే విధానం, శిక్షణ కార్యక్రమాలు, శిక్షణ అనంతరం ధ్రువపత్రాల అందజేత తదితర అంశాలను వివరించారు. ఆసక్తి ఉన్న మహిళలకు దరఖాస్తు ఫారాలను అందజేశారు. ముద్ర రుణాల లబ్ధిదారులు, డ్వాక్రా సంఘాల మహిళలు, డివిజన్‌లోని వివిధ గ్రామాలకు చెందిన మహిళలు సదస్సులో పాల్గొన్నారు. దరఖాస్తు ఫారాలను పూరించి సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు జిల్లాల తిరుమలరెడ్డి, బోడ శ్రీనివాసరావు, కోల బాలరాజు యాదవ్, ఏలూరు సత్యనారాయణ, కోల మల్లేష్ యాదవ్, సింగిరెడ్డి సత్యనారాయణరెడ్డి, రామిడి ప్రభాకర్‌రెడ్డి, బత్తుల కుమార్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆట స్థలాలను పరిరక్షించాలి

**అక్రమ దాబాను వెంటనే మూసివేయాలి: కే. శ్రీనివాస్ వర్మ**



అల్వాల్, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) : ఓల్డ్ అల్వాల్, మంగాపురం ఫుట్‌బాల్ మైదానాలను క్రీడలకే పరిమితం చేసి పరిరక్షించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే. శ్రీనివాస్ వర్మ డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా స్థానికులు పోరాడి కాపాడుకున్న ఈ మైదానాలను గత ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వడాన్ని అప్పట్లో స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారని తెలిపారు. ప్రస్తుతం మైదానాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా దాబా ఏర్పాటు చేసి వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. దాబా ఏర్పాటుకు ఎవరి అనుమతులు ఉన్నాయో, దీని వెనుక ఎవరున్నారో అధికారులు సమగ్రంగా విచారించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని కోరారు. మైదానాలకు ఇచ్చిన లీజులను రద్దు చేసి, వాటిని క్రీడా అవసరాలకే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమంగా ఏర్పాటు చేస్తున్న దాబాను వెంటనే మూసివేయాలని, అధికారులు స్పందించకపోతే స్థానికులు, క్రీడాభిమానులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని శ్రీనివాస్ వర్మ హెచ్చరించారు.



# గణనాథుని కృపతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

**మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాం రవి**

శామీర్‌పేట, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) : విఘ్నేశ్వరుని కృపతో మూడు చింతలపల్లి మున్సిపాలిటీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మున్సిపల్ చైర్మన్ జాం రవి ఆకాంక్షించారు. శుక్రవారం లక్ష్మాపూర్ గ్రామంలోని వివిధ గణేష్ మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు మండపాలను సందర్శించిన ఆయన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీరజ్ గౌడ్, నాయకులు కామిడి బాబు దొర, పి. నాగరాజు, సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, కటికల గోపి, బండెల ప్రభాకర్, కొల విద్యాకర్, పి. బాలేష్, రామ సేన యూత్ నిర్వాహకులు తాటికొండ కార్తీక్ గౌడ్, కటికల లక్ష్మీముదిరాజ్, కటికల అభి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్‌జీవోపై అసత్య కథనాన్ని ఖండిస్తున్నాం

**జేఏసీ చైర్మన్, టీఎన్‌జీవో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బి.రవిప్రకాష్**

**వాస్తవాలు తెలుసుకోకుండా సంఘ ప్రతిష్ఠను దెబ్బతీసేలా కథనాలు సరికాదు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) : టీఎన్‌జీవో సంఘం జిల్లా శాఖపై ఓ దినపత్రికలో ప్రచురితమైన అసత్య, వాస్తవ విరుద్ధ కథనాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్, టీఎన్‌జీవో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బి.రవి ప్రకాష్ తెలిపారు. ఒక ఉద్యోగికి సంబంధించిన అంశాన్ని మొత్తం సంఘానికి ఆపాదిస్తూ వార్తలు రాయడం బాధ్యతారాహిత్యమన్నారు. సంబంధిత వాస్తవాలు, సంఘం ప్రతినిధుల వివరణ తీసుకున్న తర్వాతే కథనం ప్రచురించాల్సి ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు నిబంధనల ప్రకారం పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. టీఎన్‌జీవో ఎప్పుడూ బెదిరింపులు, ఒత్తిళ్లకు పాల్పడదని, వినతి పత్రాలు, చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

తెలంగాణ ఉద్యమంలో టీఎన్‌జీవోకు ప్రత్యేక పాత్ర ఉందని, 1969 ఉద్యమం నుంచి ఉద్యోగుల హక్కుల కోసం సంఘం పోరాడుతోందని తెలిపారు. 2011 సకల జనుల సమ్మెలో ఉద్యోగ సంఘాలు కీలక పాత్ర పోషించాయని గుర్తుచేశారు. ఉద్యోగులకు అన్యాయం జరిగితే ప్రశ్నిస్తాం. చట్టబద్ధ, ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే సమస్యలను పరిష్కరిస్తాం అని రవి ప్రకాష్ స్పష్టం చేశారు. వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు.



# బోడుప్పల్‌లో భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు

**పలు మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్**

బోడుప్పల్-జనంసాక్షి : బోడుప్పల్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా బోడుప్పల్‌లోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ గణేష్ మండపాల్లో కొలువుదీరిన విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాథుడికి పుష్పాలు సమర్పించి, భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, బోడుప్పల్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమాల్లో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువత, ఈ కార్యక్రమం లో 11 వ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కల్యాణ్ కుమార్ ,ఫకీర్ హరినాథ్ రెడ్డి ,పడతం లోకేష్ ,మోతే రాజు ,నర్సింగ్ నాయక్ ,దేవరకొండ వెంకటచారి ,బజారు కిరణ్ తో పాటు ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దీన్‌దయాళ్ ఉపాధ్యాయకు ఘన నివాళి

**చీర్యాల ఎక్స్‌రోడ్డులో భాజపా నాయకుల నివాళి**

కీసర, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) : దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలు, సిద్ధాంతాలు నేటికీ స్ఫూర్తిదాయకమన్ని, సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషిని బీజేపీ నాయకులు కొనియాడారు. పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కీసర డివిజన్‌లోని చీర్యాల ఎక్స్‌రోడ్డులో భాజపా నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జిల్లాల తిరుమలరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కీసర డివిజన్ అధ్యక్షుడు కోల బాలరాజు యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏలూరు సత్యనారాయణ ముదిరాజ్, ఉమారెడ్డి, కోల



మల్లేష్ యాదవ్, బర్లపాటి ఆంజనేయులు, కంచెమీరు సుదర్శన్, శివ ముదిరాజ్, మహేందర్, కంచుగంటి బాలకృష్ణ, వీరస్వామి, భాస్కర్ ముదిరాజ్, రామిడి ప్రభాకర్‌రెడ్డి, బత్తుల ఆంజనేయులు, బత్తుల కుమార్, కోల శ్రీనివాస్ యాదవ్, నాగేష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# వినాయకుడికి ప్రత్యేక పూజలు

బోడుప్పల్-జనంసాక్షి : బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బుడగ జంగాల కాలనీలో నల్లపోచమ్మ తల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మోతే రాజు ఆహ్వానం మేరకు బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు... వినాయకుడికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు కాటం రాజిరెడ్డి, బందారపు శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బస్పల్లి లైన్మెన్‌కు కరెంట్ షాక్



దోమ (జనంసాక్షి) : దోమ మండలంలోని బాస్‌పల్లి గ్రామంలో విద్యుత్ ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాన్స్‌ఫార్మర్‌పైకి ఎక్కిన లైన్‌మెన్ సాయిలు (48) విద్యుత్ షాక్‌కు గురై తీవ్రంగా గాయపడ్డారు. వివరాల ప్రకారం.. విద్యుత్ పనుల నిమిత్తం ట్రాన్స్‌ఫార్మర్‌పైకి ఎక్కిన లైన్‌మెన్ సాయిలుకు ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలింది. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన సహచరులు, స్థానికులు చికిత్స నిమిత్తం పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనపై సంబంధిత అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

# జపాన్ విద్యలో క్రమశిక్షణ తెలంగాణకు కొత్త దిశ

## 40 మంది సభ్యుల అధ్యయన బృందంలో మేడ్చల్ డీఈఓ రేణుక దేవి

### స్వీయ బాధ్యత, పరిశుభ్రత, సాంకేతిక విద్య, విద్యార్థుల శిక్షణపై ప్రత్యేక అధ్యయనం



**జపాన్ విద్యావిధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం తనకు విద్యారంగంపై కొత్త అవగాహనను అందించిందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రేణుక దేవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన 40 మంది సభ్యుల బృందంతో కలిసి జపాన్‌లోని పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, సాంకేతిక విద్యా సంస్థలను సందర్శించిన ఆమె.. అక్కడి విద్యా వ్యవస్థలో కనిపించిన క్రమశిక్షణ, స్వీయ బాధ్యత, మాతృభాషకు ప్రాధాన్యం, ప్రాక్టికల్ విద్య, ప్రత్యేక అవసరాల విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధ తెలంగాణకు ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు..**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 25 (జనంసాక్షి)**

జపాన్ పర్యటనలో భాగంగా ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్లు, అసిస్టెంట్ డైరెక్టర్లు, గెజిటెడ్ హెడ్‌మాస్టర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్‌తో కూడిన బృందం పలు విద్యా సంస్థలను సందర్శించింది. అక్కడి విద్యా విధానాలు, బోధనా పద్ధతులు, విద్యార్థుల అభివృద్ధికి అమలు చేస్తున్న కార్యక్రమాలను అధ్యయనం చేసింది.

**చిన్నారుల నుంచే బాధ్యతాయుత పౌరుల తయారీ**

జపాన్‌లోని కిండర్‌గార్డెన్‌లలో విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉండటం విశేషమని రేణుక దేవి తెలిపారు. ఉదయం 7.30 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కిండర్‌గార్డెన్‌లు కొనసాగుతూ పిల్లల సమగ్ర వికాసానికి అనుకూల వాతావరణం కల్పిస్తున్నారని చెప్పారు. చిన్నారుల్లో సామాజిక నైపుణ్యాలు, స్వీయ క్రమశిక్షణ, బాధ్యతా భావాన్ని పెంపొందించే విధంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని వివరించారు.

**పరిశుభ్రతకు ప్రత్యేక పాఠం**

జపాన్ పాఠశాలల్లో పరిశుభ్రతను ఒక విలువగా బోధిస్తున్నారని రేణుక దేవి తెలిపారు. పాఠశాలల్లో ప్రత్యేకంగా సమయం కేటాయించి విద్యార్థులే తరగతి గదులు, ప్రాంగణాలను శుభ్రం చేస్తారని చెప్పారు. కొన్నిసార్లు ఉపాధ్యాయులే కావాలనే కాగితాలు చించి వేయగా.. వాటిని విద్యార్థులు శుభ్రం చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా విద్యార్థుల్లో బాధ్యత, సమిష్టి భావన పెంపొందుతుందన్నారు.

**ఆటలకే మొదటి ప్రాధాన్యం**

చదువుతో పాటు క్రీడలకు జపాన్‌లో విశేష ప్రాధాన్యం ఉందని ఆమె చెప్పారు. ముఖ్యంగా జిమ్నాస్టిక్స్‌ను ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా నేర్పిస్తున్నారని తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచే శారీరక దృఢత్వం, సమన్వయ నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నారని చెప్పారు. అప్పర్ ప్రైమరీ, హయ్యర్ సెకండరీ స్థాయిలో లాంగ్‌జంప్, హైజంప్ వంటి క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారని వివరించారు.

**ప్రతి విద్యార్థికి ట్యాబ్.. ప్రతి ఒక్కరికీ ప్రయోగ పరికరాలు**

పలు విద్యా సంస్థల్లో 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రతి విద్యార్థికి వ్యక్తిగత ట్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయని రేణుక దేవి తెలిపారు. ఫిజిక్స్ ల్యాబ్‌లలో ఒక ఉపాధ్యాయుడు ప్రయోగం చేసి చూపించడం కాకుండా.. ప్రతి విద్యార్థి స్వయంగా ప్రయోగాలు చేసేలా టెస్ట్‌ట్యూబ్‌లు, రసాయనాలు, ఇతర పరికరాలు అందిస్తున్నారని చెప్పారు. దీనివల్ల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా నైపుణ్యాలు పెరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు.

**మాతృభాషే బలమైన పునాది**

జపాన్ ప్రజలు తమ మాతృభాషను అత్యంత గౌరవంగా భావిస్తారని రేణుక దేవి తెలిపారు. ఉన్నత విద్య నుంచి సాంకేతిక విద్య వరకు దాదాపు మొత్తం విద్యా వ్యవస్థ జపనీస్ భాషలోనే కొనసాగుతుందని చెప్పారు. ఇంగ్లీష్ తెలిసినా.. స్థానిక భాషకే ప్రాధాన్యం ఇస్తారని పేర్కొన్నారు. భాష, సంస్కృతి, జాతీయ గుర్తింపును కాపాడుకోవడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోందన్నారు.

**టీచర్లకు నిరంతర శిక్షణ**

ప్రముఖ విశ్వవిద్యాలయాలను సందర్శించిన సందర్భంగా ఉపాధ్యాయుల శిక్షణా విధానాలను కూడా పరిశీలించినట్లు తెలిపారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా పరిపాలన సిబ్బందికి నిరంతర శిక్షణ అందిస్తున్నారని చెప్పారు. ఉపాధ్యాయుల ఎంపిక కూడా వారు అభ్యసించిన కోర్సుల ఆధారంగానే జరుగుతుందని తెలిపారు.


**రోబోటిక్స్‌లో విద్యార్థుల ప్రతిభ**

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సందర్శనలో 3డీ ప్రింటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ రంగాల్లో జరుగుతున్న పరిశోధనలను పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థులే స్వయంగా రోబోలను రూపొందించి పోటీల్లో పాల్గొంటున్నారని చెప్పారు. అసెంబ్లింగ్, డిజైనింగ్, టెస్టింగ్ వంటి నైపుణ్యాలను చిన్ననాటి నుంచే నేర్పించడం జపాన్ సాంకేతిక పురోగతికి ప్రధాన కారణమని అభిప్రాయపడ్డారు.

**ప్రత్యేక అవసరాల పిల్లలకు ప్రత్యేక ప్రపంచం**

ప్రత్యేక అవసరాలున్న విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన విద్యా సంస్థలు తనను అత్యంతగా ఆకట్టుకున్నాయని రేణుక దేవి తెలిపారు. స్విమ్మింగ్ పూల్‌లు, ప్రత్యేక శిక్షణా కేంద్రాలు, ప్రత్యేక బాత్రూమ్‌లు, సహాయక పరికరాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. నడవలేని విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు కలిసి స్విమ్మింగ్ నేర్పించడం ప్రత్యక్షంగా చూశానన్నారు. చేతివేళ్ల కదలికలు మాత్రమే ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక కీబోర్డులు రూపొందించడం అక్కడి సాంకేతిక పురోగతికి నిదర్శనమని పేర్కొన్నారు.

**తెలంగాణకు ఆదర్శం**




జపాన్‌లో గమనించిన విద్యా విధానాల్లో స్వీయ బాధ్యత, క్రమశిక్షణ, పరిశుభ్రత, మాతృభాషకు గౌరవం, ప్రాక్టికల్ ఆధారిత బోధన, ప్రత్యేక అవసరాల విద్యార్థుల పట్ల శ్రద్ధ, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి అంశాలు తెలంగాణ విద్యా వ్యవస్థలో మరింతగా అమలు చేయాల్సిన అవసరం ఉందని రేణుక దేవి అభిప్రాయపడ్డారు. ఈ పర్యటనను కేవలం విదేశీ యాత్రగా కాకుండా తెలంగాణ విద్యాభివృద్ధికి ఉపయోగపడే అధ్యయన యాత్రగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు.

**ఇన్‌స్పెక్షన్ కన్నా 'బాధ్యత'కు విలువ**

జపాన్ విద్యా వ్యవస్థలో తనను ఎక్కువగా ఆకట్టుకున్న అంశం స్వీయ బాధ్యత అని రేణుక దేవి పేర్కొన్నారు. అక్కడ సాధారణంగా ఇన్‌స్పెక్షన్లు, ఫాలోఅప్‌లు చాలా తక్కువగా ఉంటాయని చెప్పారు. ఒకసారి విధుల షెడ్యూల్ ఖరారైతే.. ఉపాధ్యాయులు, సిబ్బంది ఏడాది పొడవునా అదే క్రమశిక్షణతో అమలు చేస్తారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను తామే నిర్వర్తించే సంస్కృతి అక్కడ బలంగా కనిపించిందన్నారు.

**ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే శిక్షణ**

భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలను ఎలా ఎదుర్కోవాలో విద్యార్థులకు చిన్ననాటి నుంచే శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. సురక్షిత నిర్మాణాలు, ఆధునిక సాంకేతికతతో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.



జనంసాక్షి

# అరుణోదయ సంస్కృతిక సమాఖ్య 50 ఏళ్ల సందర్భంగా 50 గంటల ప్రజా కళాజాత

**హయత్ నగర్, సెప్టెంబర్ 25 (జనం సాక్షి) :** అరుణోదయ సంస్కృతిక సమాఖ్య ప్రతిఘటన పోరాటాల్లో పుట్టి, ప్రజా కళా ఉద్యమంగా ఎదిగి ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 50 గంటల నిరవధిక ప్రజా కళాజాత నిర్వహించనున్నట్లు ప్రజా కళాజాత ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కట్ట భగవంత రెడ్డి తెలిపారు. సెప్టెంబర్ 26, 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి ఆర్టీసీ కళ్యాణమంటపంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు వందలాది ప్రజా కళా ప్రదర్శనలు, పాటలు, చిందు బాగోతాలు, యక్షగానాలు, భూబాగోతా లు, నాటకాలు, ఉపన్యాసాలు, పుస్తకావిష్కరణలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కంజీర, డోలు, డప్పు, కొమ్ము వంటి సంప్రదాయ వాయిద్యాలతో పాటు అనేక ఆదివాసీ నృత్యాలు, వివిధ ప్రజా కళారూపాలను ప్రదర్శించనున్నట్లు తెలిపారు.



పెట్టుబడి, మతం కవల పిల్లలుగా కొనసాగిస్తున్న దోపిడీ సంస్కృతి, సాహిత్యాలకు వ్యతిరేకంగా ప్రతిఘటనను నిర్మించడం, ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతిని విస్తరించడం లక్ష్యంగా ఈ ప్రజా కళాజాత నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరుతూ రాష్ట్రంలోని అనేక కేంద్రాల్లో పోస్టర్లు, కరపత్రా లను ఆవిష్కరించి ప్రజలకు పంచుతున్నట్లు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రజా కళాజాత ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి కట్ట భగవంత రెడ్డి, కొండ నాగేశ్వరరావు, రైతు కూలీ సంఘం అధ్యక్షులు నాగిరెడ్డి, మల్సూరు, పోతుల రమేష్, విజయ్, పాండు, భూపతి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని మాట్లాడారు.



# జడ్పీ రోడ్డుపై గోతులు.. ప్రమాదాలకు నెలవు

### గుంతలు పూడ్చాలని బీజేపీ నిరసన

**ఎల్బీనగర్ సెప్టెంబర్ 25 (జనం సాక్షి) :** బైరామల్‌గూడ డివిజన్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి నగర్ నుంచి టీకేఆర్ కమాన్ వరకు ఉన్న జడ్పీ రోడ్డుపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చాలని బీజేపీ నాయకులు బైరాములగూడ డివిజన్ అధ్యక్షుడు ఎరుకల మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు. నెలలుగా గోతుల్లో వర్షపు నీరు నిలిచి ప్రమాదాలకు కారణమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బైరామల్‌గూడ డిప్యూటీ కమిషనర్ రోడ్డును స్వయంగా పరిశీలించి తక్షణ మరమ్మతులు చేపట్టాలని బీజేపీ నాయకులు కోరారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు బొగ్గుల మాధవరెడ్డి, జనరల్ సెక్రటరీ అమర్నాథ్‌రెడ్డి, గౌని వెంకటేష్‌గౌడ్, కంది శ్రీనివాస్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు వెంకటాచారి, శక్తి కేంద్ర ఇన్‌చార్జి రాజవర్ధన్‌రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు విజయశ్రీ చౌదరి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మణిగౌడ్, నరేష్, విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన్సూరాబాద్‌లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**హయత్ నగర్ సెప్టెంబర్ 25 (జనం సాక్షి) :** గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మన్సూరాబాద్‌లో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన కుంటను, భక్తుల సౌకర్యార్థం అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

మురికి నీటిలో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేయకుండా, పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాలనే ఉద్దేశంతో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన మేరకు మన్సూరాబాద్‌లో ప్రత్యేకంగా నిమజ్జన నీటి కుంటను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తెలిపారు. బోర్ల ద్వారా కుంటలోకి నీటిని సరఫరా చేయడంతో నిమజ్జన సమయంలో నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.



మన్సూరాబాద్‌తో పాటు ఎల్బీనగర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కూడా ఇలాంటి నిమజ్జన కుంటలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఏడాది మన్సూరాబాద్ నిమజ్జన కుంటలో వేలాది గణేష్ విగ్రహాలను భక్తులు నిమజ్జనం చేస్తున్న నేపథ్యంలో, ఈసారి కూడా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, తూర్పాటి చిరంజీవి, జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణపయ్య విగ్రహ దాత ముస్లిం యువకుడు రషీద్‌కు ఘన సన్మానం



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 26 (జనంసాక్షి):** మండల పరిధిలోని ఏర్పుమళ్ళ గ్రామంలో జెండా కట్ట యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి సన్నిధిలో శుక్రవారం వేలంపాట నిర్వహించగా అత్యధికంగా వేలంపాట పాడి గ్రామానికి చెందిన సారా నవీన్ రూ. 28,000 లకు లడ్డు దక్కించుకు న్నారు. హిందూ ముస్లిం అయినా భగవంతు డు అందరికీ ఒక్కడేనని తన వంతు సహాయంగా గణపయ్య విగ్రహం కావాలని అడిగిన యువకులకు ముస్లిం యువకుడు రషీద్ సొంత డబ్బులతో విగ్రహము ఇప్పించాడు. దీనికి కృతజ్ఞతగా యువకులు ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించి నిమజ్జనానికి తరలించారు.



# మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే క్యాంటీన్ ద్వారా మహిళలకు ఉపాధి : ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే క్యాంటీన్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశం లభిస్తుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఇందిరా క్యాంటీన్ ను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాన్యులు, కార్మికులు, చిరు వ్యాపారులు, ఉద్యోగులు, నిరుపేదలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలనే ఉద్దేశంతో ఇందిరా క్యాంటీన్ ను ప్రారంభించామని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ఈ క్యాంటీన్ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ప్రజలకు నాణ్యమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘంలో నూతన శకం

**ఆదాయ వనరుల కోసం 6 గదుల నూతన వసతి గృహ నిర్మాణానికి భూమి పూజ.**

**అధ్యక్షులు కోట మురళీకృష్ణ, కార్యదర్శి కోట్రిక కిరణ్ కుమార్ .**

**తాండూరు సెప్టెంబర్ 25(జనంసాక్షి) :** ఆర్యవైశ్య సంఘ అభివృద్ధిలో భాగంగా నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సంఘ అభివృద్ధిలో భాగంగా సంఘ కార్యాలయం పైన ఆరు రూములతో నూతనంగా వసతి గృహాన్ని నిర్మించేందుకు నిర్ణయించారు. కార్యవర్గం మరియు సలహా మండలి సభ్యులు, అలాగే ఆర్యవైశ్య యువజన సంఘం, ఆర్యవైశ్య మహిళా సంఘం మరియు మాజీ అధ్యక్ష, కార్యదర్శుల ఆమోదం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. సంఘం యొక్క ఆదాయం మరియు వసతి సౌకర్యాన్ని మెరుగుపరచడం కోసం ఈ నూతన వసతి గృహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధ్యక్షులు కోట మురళీకృష్ణ, కార్యదర్శి కోట్రిక కిరణ్ కుమార్. శ్రీ వాసవి మాత ఆశీస్సులు, శ్రీ నగరేశ్వర స్వామి ఆశీస్సులతో నూతన వసతి గృహ నిర్మాణానికి పూజ చేయడం జరిగిందని తెలిపారు అతి త్వరలో ఈ నూతన వసతి గృహాన్ని అందుబాటులోకి తీసుకురావాలని, త్వరితగతిన పూర్తి చేయాలని సంకల్పించామ ని పేర్కొన్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం తాండూరు కార్యవర్గ సభ్యులు, సలహా మండలి సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజున సేవా స్ఫూర్తి పాఠశాలకు ఫర్నిచర్, విద్యా సామగ్రి అందజేత



**చేవెళ్ల, సెప్టెంబర్ 25 (జనంసాక్షి) :** చేవెళ్ల బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు మహమ్మద్ జాహెద్ తన పుట్టినరోజు వేడుకలను ఆర్భాటాలకు దూరంగా సేవా కార్యక్రమాలతో జరుపుకున్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు తన సొంత ఖర్చులతో కుర్చీలు, బీరువా, చెత్తబుట్టలు, విద్యాసామగ్రి తదితర అవసరమైన వస్తువులను అందజేశారు. అదేవిధంగా అంతారం--ఇబ్రహీంపల్లి వార్డులోని మదర్సా విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేశారు. పుట్టినరోజు వేడుకలను విద్యార్థుల అవసరాలకు ఉపయోగపడే విధంగా నిర్వహించడం ద్వారా సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమాలకు రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ అవార్డు గ్రహీత, సామాజికవేత్త, ప్రభుత్వ ఉపాధ్యాయుడు పి. రామకృష్ణారావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ హాజరై మహమ్మద్ జాహెద్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జాహెద్‌ను ప్రత్యేకంగా అభినందిస్తూ, పుట్టినరోజు సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజా నికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఊరడి రాంప్రసాద్, సామాజిక కార్యకర్త అత్తెల్లి జగన్నాథ్ రెడ్డి, బురాన్ రాజు, మైనార్టీ నాయకులు యాసిన్, దాతర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

**బొంరాస్ పేట, సెప్టెంబర్ 25 (జనం సాక్షి):** మండల కేంద్రంలో శుక్రవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 110వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఉప్పరి జగదీశ్వర్ సాగర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాబయ్య నాయుడు, జనార్ధన్, శ్రీనివాస్, సతీష్ ముదిరాజ్, రాజు నాయక్, రాజారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకోవాలి.

### మోమిన్ పేట సిఐ జి వెంకట్.

**మోమిన్ పేట సెప్టెంబర్ 25 (జనం సాక్షి)** నేటి సమాజంలో యువత ప్రభుత్వ ఉద్యోగా లపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని ఎంచుకొని తనకాళ్లపై తాను నిలబడాలని మోమిన్ పేట సిఐ జి వెంకట్ తెలిపారు. శుక్రవారం మోమిన్ పేట మండల కేంద్రంలో నూతనంగా ఎంజిఐ. భూమి ఇవి, ఎలక్ట్రిక్ స్కూటర్ షాపును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నీటి యువత చదువుతోపాటు వ్యక్తి నైపుణ్యాన్ని అలవర్చుకొని తన కాళ్ళ పైతాను నిలబడే, స్వయం ఉపాధిని ఎంచుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమానులు నరేష్ మల్లేష్, స్థానిక ఎస్సై భరత్ భూషణ్, మల్లేశం దుర్గం చెరువు, పోచారం వెంకటేష్, ఆయా గ్రామాల యువకులు నాయకులు పాల్గొన్నారు.